RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 29 ఆదివారం సంపుటి : 28 సంచిక : 304


2 లో

## ఎక్సైజ్ సీఐ వేధింపులకు నిరసనగా కానిస్టేబుల్ ధర్నా

## ఇలాగైతే ఎలా..?

# పార్టీకి గడ్డు కాలమే..!







### - మూడోసారి తాడేపల్లి కి చేరిన వై.పాలెం తెదేపా రాజకీయం

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (డిసెంబర్ 28):

యర్రగొండపాలెం నియోజకవర్గం లో అధికార టీడీపీ నవ్వులపాలు అవుతుంది. రోజు రోజుకు అధికార పార్టీపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పై అసమ్మతి నేతలు యుద్ధం ప్రకటించారు.ఇప్పటికి మూడు మండలాలలో అధికార పార్టీ కార్యకర్తలు తమ సమస్యలను వివరించారు. స్థాని క సంస్థలు ఎన్నికలలో వైపాలెం నియోజకవర్గంలో పార్టీకి గడ్డు కాలమేనా. ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జ్ కేవలం అధికార పార్టీగా తాము ఉంటే తమకు సంబంధం లేకుండా వైయస్సార్ పార్టీ కి చెందిన వారికి పనులు చేస్తున్నారంటూ ఇప్ప టికే రెండు మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు రాష్ట్ర అధిష్టానానికి ఫిర్యాదు చేసి ఉన్నారు. ఈ క్రమంలోని శనివారం త్రిపురాంతకం మండలం కూటమి ప్రభుత్వానికి చెందిన జనసేన భాజపా తెదేపా నాయకులు కార్యకర్తలు రాష్ట్ర అధిష్టానానికి తెలియజేయడానికి తాడేపల్లికి తరలి వెళ్లాయి.. సుమారు 70 నుండి 80 వాహనాలలో 200 మంది నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గంలో జరుగుతున్న అవకతవకలను ప్రస్తుత ఇన్చార్జి పై ఫిర్యాదు చేయడానికి వివరించ డానికి తాడేపల్లి కి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతం లో తాము గత ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నామని ఐదేళ్ల పాటు అనేక అవమానాలను వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు వలన ఎదుర్కొన్నామని కానీ ప్రస్తుతం ఇన్చార్జి వలన అసలు తాము తెదేపాలో ఉన్నామా వైఎస్ఆర్సిపి లో ఉన్న మా అనే అనుమానం

2 లో

## సోషల్ మీడియా ప్రచారమే

# గెలుపు సాధనం

### - ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (డిసెంబర్ 28): నియోజక వర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా టీం కు నూతన సంవత్సరం సందర్భం గా దుస్తులను ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమకాలిన రాజకీయాల్లో పార్టీల విధానాలను ప్రజలకు వేగంగా విశ్లేషణ పూర్వ కంగా చేర్చడంలో సోషల్ మీడియా ప్రచారం కీలకంగా మారిందని, నియోజక వర్గములో నా గెలుపు కుసోషల్ మీడియా ప్రచారమే ప్రధాన కారణమని ,పార్టీ విధానాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తునే అధికార

4 లో

## నేడు హైందవ శంఖారావ సన్నాహక బైక్ ర్యాలీ




### - హిందూ సంఘాల ప్రతినిధులు పాల్గొని జయప్రదం చేయండి

అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 28):

దేవాలయాలు ప్రభుత్వ హస్తాల నుండి విముక్తి కొరకై,హిందూ ధర్మ రక్షణ దేవాలయాలపై దాడులను నిరసిస్తూ జనవరి 5 వ తేదీన విజయవాడ మహా నగరంలో లక్షలాది మందితో చేపట్టిన హైందవ శంఖారావం భారీ బహిరంగ సభ కార్యక్రమానికి మద్దతుగా మన మార్కాపురం పట్టణంలో 29 ఆదివారం ఉదయం 10:30 గంటలకు పట్టణంలోని తర్లుపాడు రోడ్డు లో గల ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద నుండి పట్టణ పురవీధులలో సన్నాహక భారీ బైక్ ర్యాలీ

2 లో

## ఎక్సైజ్ సీఐ వేధింపులకు నిరసనగా కానిస్టేబుల్ ధర్నా

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 28): యర్రగొండపాలెం ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులు, తనను కులం పేరు తో దూషిస్తూ నిత్యం వేధిస్తున్నాడని ఆరోపిస్తూ మార్కాపురం ఎక్సైజ్ శాఖ కార్యాలయం ఆవరణలో శనివారం ఎక్సైజ్ కానిస్టేబుల్ శంకర్ నాయక్ బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చేయని తప్పుకు తనను బలి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఐ, ఎస్ఐ ఒక్కటై తనను ఇబ్బంది పెట్టడం పట్ల ఆయన నిరసన వ్యక్తం చేశారు. వాళ్ళు చేసిన తప్పిదాన్ని తనపై మోపుతూ,తనను దూషించారని కానిస్టేబుల్ శంకర్ నాయక్ పేర్కొన్నారు. ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు. మార్కాపురం ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు ఇచ్చిన హామీ మేరకు శంకర్ నాయక్ తన నిరసన ను ముగించారు.కాగా యర్రగొండపాలెం ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో అవినీతి పరాకాష్ట కు చేరిందని సమాచారం. మద్యం షాపుల వద్ద వముళ్ళతో పాటు బెల్ట్ షాపులు నిర్వహిస్తే పట్టించుకోకుండా వారి వద్ద కూడా లంచాలు తీసుకుంటున్నట్లు బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## ఇలాగైతే ఎలా..? పార్టీకి గడ్డు కాలమే..!

కలుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గత పార్టీలో సైతం తాము తీవ్ర ఇబ్బందులు పడిన కూడా భవిష్యత్తు మనదే అన్న ఆలోచనలు పార్టీ కోసం పనిచేసిన కేవలం ఒక వర్గానికి చెందిన వారిని మాత్రమే ఇన్చార్జి ఎందుకు పక్కన పెడుతున్నారు. తమకి ఇంతవరకు అర్థం కావడం లేదని వారు అంటున్నారు. ఏ పార్టీ అయినా కూడా ప్రజలకు మేలు చేకూర్చే విధంగా బాధ్యత నిర్వహిస్తుందని కానీ మన ప్రభుత్వంలో అన్ని విధాల మేలు చేకూర్చే ప్రభుత్వం పని చేస్తున్న కూడా ప్రస్తుతం నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీకి చెందిన నాయకుల హవా మాత్రమే కొనసాగుతుందన్నారు.ఆ పార్టీకి చెందిన నాయకులే వారు చెప్పిన మాటలు వినాలంటూ అందుకు అనుగుణంగా ఇన్చార్జి సైతం ప్రవర్తిస్తున్నట్లు వారు ఆరోపించారు.నియోజకవర్గం లోని ఐదు మండలాలలో పార్టీకి పూర్తిస్థాయిలో బలం ఉన్నా కూడా ఏనాడు అధికార పార్టీకి చెందిన నాయకులు ఇలా రోడ్డు ఎక్కలేదని గాని ప్రస్తుతం ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో మాత్రమే రోడ్లపైకి వచ్చే పరిస్థితి నెలకొందని వారు అంటున్నారు. గడిచిన ఆరు నెలల కాలంలో నియోజకవర్గంలో కేవలం గత పార్టీకి చెందిన వారికే న్యాయం చేకూరిందని ఈ విషయం ఒక్కసారి నియోజకవర్గంలో విచారణ చేపడితే అర్థమవుతుందన్నారు. జరుగుతున్న విషయాలపై ప్రశ్నిస్తే తాము ఇతర పార్టీల కు చెందిన వారు అంటూ మాపై నెపంవేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అసలు నియోజకవర్గంలో జరుగుతున్న స్థితిగతులు ఒక్కసారి రాష్ట్ర అధిష్టానం దృష్టి సారిస్తే బాగుండేదని కానీ రాష్ట్ర అధిష్టానం సైతంవారు చెప్పిన మాటలకే వంత పాడుతుందని వారు తెలియజేస్తున్నారు. కానీ నియోజకవర్గంలో ఒక పార్టీకి ఒక వర్గం పూర్తి స్థాయిలో దూరమయ్యారని వారు తెలియ జేస్తున్నారు. అలాగే అధికారం మన వైపు ఉన్నా కూడా కేవలం గత ప్రభుత్వానికి చెందిన నాయకులు కార్యకర్తలు మాత్రమే లబ్ధి పొందుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. స్థానికంగా ఉన్న వారు తోడ్పాటు అందిస్తున్నారని అధికార పార్టీకి చెందిన వారే తెలియజేస్తున్నారంటే నియోజకవర్గ పరిస్థితి ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. ఇదే పరిస్థితి కొనసాగితే జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలోప్రస్తుత అధికార పార్టీ తరఫున బరిలో నిలవడానికి ఏ ఒక్కరు ముందుకు రారని వారు అంటున్నారు. అధిష్టానం సైతం పునరాలోచించాలని నియోజకవర్గంలో జరుగుతున్న అవకతవకలపై దృష్టి సారించాలని వారు కోరుతున్నారు.మొత్తం మీద ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో అధికారం అక్కడ ఉన్నా కూడా ఇక్కడ మాత్రం అధికారం లేని మరొక పార్టీ ఉంది అన్న రీతిలో జరుగుతున్న మాట మాత్రం వాస్తవం. ఎమ్మెల్యే తాటిపర్తి హయాంలో నియోజకవర్గంలో మెజారిటీ స్థానాలను పొందే రీతిలో ఆయన పావులు కదుపుతుంటే అధికార పార్టీకి చెందిన నాయకులు మాత్రం నియోజకవర్గంలో జరుగుతున్న కుంభకోణాలు అరాచకాలు లెక్కలు బొక్కలు తేల్చడానికి శాయశక్తుల ఇబ్బందులు పడుతున్నారు. కుటుంబంలో ఉన్న సమస్యలను పరిష్కరించ వలసింది పోయి మేమింతే అన్న రీతిలో ప్రవర్తిస్తున్నారు. ఇదే పద్ధతి కొనసాగితే నియోజకవర్గంలో జగనున్న రోజులలో శృంగభంగం తప్పదు.ఈ కార్యక్రమానికి త్రిపురాంతకంమండల తెదేపా నాయకులు ఊట్ల సీతారామయ్య,జనసేన నాయకులు భీమిసెట్టి వెంకటేశ్వర్లు,మండల టీడీపీ నాయకులు గుత్తా మూర్తయ్య చౌదరి నాయకత్వం వహించారు.

## నేడు హైందవ శంఖారావ సన్నాహక బైక్ ర్యాలీ

మొదటి పేజి తరువాయి

కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. మార్కాపురం పట్టణ, పరిసర ప్రాంత హిందూ బంధువులు పెద్ద ఎత్తున ఈ యొక్క సన్నాహక బైక్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని హిందూ ధర్మ పరిరక్షణకు హైందవ శంఖారావం కార్యక్రమానికి తమ మద్దతును తెలియజేయాలని మార్కాపురం హిందూ చైతన్య వేదిక కమిటీ నాయకులు టి.వెంకటేశ్వర రెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు.

## రామాపురం లో పొలం పిలుస్తోంది కార్యక్రమం



అగ్ని న్యూస్,రాచర్ల (డిసెంబర్ 28):

మండలం రామాపురం గ్రామంలోని మిరప పంటను శనివారము ఉద్యాన శాఖ అధికారిని విష్ణు ప్రియ పరిశీలించారు. మిరప పంట లో తామర పురుగు, తెల్ల దోమ ఎక్కువ ఉన్నట్లు తెలిపారు. పురుగుల నివారణ కోసం పొలంలో ఎకరాకు 30 నుంచి 40 బులుగు, పసుపు రంగు జిగురు అట్టలను ఏర్పాటు చేసుకోవాలని వీటి నివారణ కోసం పిప్రోనిల్ లేదా స్పైనోసాడ్ లను పిచికారి చేయాలని సూచించారు. అలాగే శిలింద్రాల వల్ల వచ్చే ఆకుమచ్చ ,కాయ మచ్చలు తగ్గించడం కోసం యం 45 ను పిచికారి చేయాలని సూచించారు. కాయ కుళ్ళు వ్యాప్తి చెందకుండా 1మి. లీ ప్రోపికోనాజిల్ లేదా 0.5 మి. లీ డైఫెన్ కొనజోల్ లేదా 2.5 గ్రా. సాఫ్ మందులను లీటర్ నీటిలో కలిపి ఒకటి మార్చి ఒకటి వారం రోజుల వ్యవధి లో పిచికారి చేయాలని సూచించారు.సూక్ష్మ పోషకాలు అందించడం కోసం ఫార్ములా 6 లీటరుకు ఐదు గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేయాలని సూచించారు అలాగే మల్టీ కే 19:19:19 లను మొక్కలకు పిచికారి చేయాలని సూచించారు. మిరప పంటలో బొబ్బర తగులు ను నియంత్రించడానికి సమీకృత తెగులు నిర్వహణ చేపట్టాలని సూచించారు.పంటలో నీటి, ఎరువుల యాజమాన్యాన్ని చక్కగా చేపట్టాలని సూచించారు.వాతావరణ పరిస్థితుల ను చూసుకుని కోతకు సిద్ధంగా గా వున్న పంటను కోసి తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు.మిరప పంటసాగు చేసే రైతులు పంటల బీమా పథకాన్ని ఉపయోగించుకోవాలని అని తెలియజేశారు. రబీ సీజన్ లో మిరప పంట సాగు చేసే రైతులు అందరూ దిగుబడి ఆధారిత పంటల బీమా పథకం ద్వారా ఎకరాకు 525 రూపాయల ప్రీమియం ను కామన్ సర్వీస్ సెంటర్, మీ సేవ ద్వారా చెల్లించాలని తెలిపారు. బ్యాంక్ ద్వారా పంట సాగుకు లోన్ తీసుకుని వుంటే బ్యాంక్ ద్వారా ప్రీమియం చెల్లించవచ్చని సూచించారు. పంట నష్ట పోతే గరిష్ఠంగా 105000 రూపాయల వరకు బీమా వస్తుంది అని తెలియజేశారు.డిసెంబర్ 31 వ తేదీ లోపు ప్రీమియం చెల్లించాలని తెలిపారు.

## రెడ్డి సంక్షేమ సేవా సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 28):

రెడ్డి సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో 2025 సంవత్సరం నూతన క్యాలెండర్ ను శనివారం రెడ్డి సంక్షేమ సేవా సంఘం మార్కాపురం నియోజకవర్గ కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి చేతుల మీదుగా కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. గత ఆరు సంవత్సరాలుగా రెడ్డి సంక్షేమ సేవా సంఘం క్యాలెండర్ కు సహకరించిన ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు రెడ్డి సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోగిరెడ్డి వెంకట నారాయణ రెడ్డి, గోరంట్ల చిన్న వెంకటరెడ్డి, కు0దూరు రమణారెడ్డి, తిరుమలరెడ్డి రామిరెడ్డి, గుంటక భాస్కర్ రెడ్డి, చిట్టి రెడ్డి నరసింహారెడ్డి ,కందుల బలరాం రెడ్డి, కందుల లక్ష్మిరెడ్డి, సాదుల యోగి రెడ్డి,ఎస్. రమణారెడ్డి, కొమ్మిరెడ్డి రామకృష్ణారెడ్డి , రమణారెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు సోదరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జిలతో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది నిరసన



అగ్ని న్యూస్,తర్లుపాడు (డిసెంబర్ 28): అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబు పై వైసీపీ నేత సుదర్శన్ రెడ్డి స్థానిక ఎంపీడీవో కార్యాలయం లోనే దాడి చేసిన సంఘటన దుర్మార్గం అని మండల పరిషత్ ఉద్యోగులు పేర్కొన్నారు. దాడికి నిరసనగా శనివారం మండల పరిషత్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది నల్ల బ్యాడ్జలతో వుయ్ వాంట్ జస్టిస్ అంటూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా విస్తరణ అధికారి బుర్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ మండల పరిషత్ కార్యాలయం లోకి చొరబడి దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, విధి నిర్వహణలో ఉన్న ఎంపీడీవో పై దాడి చేయడం అప్రజాస్వామిక చర్య, ఇటువంటి దౌర్జన్యాలకు, రౌడీ చర్యలకు కారకులైన నిందితులపై కఠినంగా వ్యవహరించాలని ,దాడి చేసినవారికి రాజ్యాంగం పట్ల, ప్రజాస్వామ్యం పట్లా ఏ మాత్రం గౌరవం లేదని అర్థం అవుతోందని, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కోటిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, ఉపాధి సిబ్బంది,పెద్దయ్య,టెక్నికల్ అసిస్టెంట్లు,కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## సేవకు సరియైన వేదిక లయన్స్ క్లబ్



అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 28): సేవ చేయాలనే సామాజిక దృక్పథం ఉన్నవారికి, లయన్స్ క్లబ్ చక్కని వేదిక అని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం మార్కాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నూతన లయన్స్ క్లబ్ ఏర్పాటు సన్నద్ధ సభను నిర్వహించారు. ఈ సభలో జోనల్ చైర్మన్ డాక్టర్ పులి శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ సేవకు డబ్బే ముఖ్యం కాదని సేవ చేయాలనే తపన ఉంటే చాలని ఆయన పేర్కొన్నారు. మనకున్న ఖాళీ సమయాన్ని సేవా కార్యక్రమాలకు వెచ్చించడం ద్వారా లబ్ధిపొందిన వారి కళ్ళలోని వెలుగు మనకు ఎంతో సంతృప్తినిస్తుందని, అవే మనకు ఆశీస్సులు అవుతాయని అన్నారు.త్వరలో జిల్లా కేంద్రం కానున్న మార్కాపురంలో లయన్స్ క్లబ్ ఏర్పాటు అత్యంత అవసరమని, కంభం లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బి.వి రామకృష్ణ అన్నారు. స్నేహం, తద్వారా సేవ, ఒక్క లయన్స్ క్లబ్ వల్లనే సాధ్యమవుతుందని ఆయన చెప్పారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ క్లబ్ బలోపేతం చేసేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు, భూపని కాశయ్య, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ టి. రామకృష్ణ, రిటైర్డ్ ప్రిన్సిపాల్, బి.వి. రంగయ్య, కంభం లయన్స్ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ మొగల్ మహబూబ్ బేగ్, కోశాధికారి సిరిగిరి వెంకట్రావు, లయన్స్ సభ్యులు, తన్నీరు బాల రంగారావు, పాఠశాల ఉపాధ్యాయులు, వివిధ వర్గాలకు చెందిన వారు పాల్గొన్నారు.

## ప్రతీ రైతు ఈ పంట నమోదు చేసుకోవాలి

– వ్యవసాయ అధికారిణి కె.బుజ్జి బాయి



అగ్ని న్యూస్,పెద్దారవీడు (డిసెంబర్ 28):

మండల వ్యవసాయ అధికారిణి కె బుజ్జి బాయి శనివారం మండలంలోని బి చెర్లోపల్లి రైతు సేవా కేంద్రాన్ని అకస్మాత్తుగా సందర్శించి ఈ పంట వెరిఫికేషన్ చేయడం జరిగింది. అదేవిధంగా అక్కడున్న గ్రామ వ్యవసాయ సహాయలుకులకి ప్రతి ఒక రైతుకి ఈ పంట కచ్చితంగా నమోదు చేయాలని చెప్పారు.ఈ పంట నమోదు చేసుకోవడానికి రైతులుకచ్చితంగా తమ పంట పాస్ బుక్కు, ఆధార్ కార్డు, బ్యాంక్ డాక్యుమెంట్స్, కౌలు రైతులు అయితే కౌలు కార్డు, తీసుకొని రావాలని సూచించారు. అదే విధంగా ప్రతి ఒక్క రైతు ఈ పంటను నమోదు చేసుకోవాలని గ్రామంలో దండోరి వేపించి చెప్పారు. ఈ పంట అనేది ప్రతి ఒక్క రైతు పొలంలోకి వెళ్లి రైతు ఫోటో దిగి ఆన్లైన్లో చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చే ఏ పథకాలకైనా ఈ పంట లో నమోదై ఉండాలని చెప్పారు. పొగాకు పంటను సందర్శించారు. అదేవిధంగా ప్రధానమంత్రి ఫసల్ భీమ యోజన గురించి రైతులకి వివరించారు.ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన వలన రైతులకి తుఫాన్లు, కరువులు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు వల్ల పంట దిగుబడి నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం అందించడం,వాతావరణ అంశాల ఆధారముగా సంభవించిన పంట నష్టాన్ని అంచనా వేసి బీమా పరిహారం చెల్లించడం,ఎంపిక చేసిన పంటలను సాగుచేస్తూ నిర్ణీత సమయం లో ప్రీమియం చెల్లించి నమోదు చేసుకున్న కౌలు రైతులతో సహా రైతులందరూ ఈ బీమా పథకములో చేరడానికి అర్హులే అని తెలిపారు. ఈ పథకం ఆఖరి తేదీ డిసెంబర్ 31న ముగుస్తుందని అదేవిధంగా జాతీయ డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ అగ్రి స్టాక్ ప్రాజెక్ట్ పేరిట ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రారంభం ఇచ్చారని తెలిపారు. ఈ రిజిస్ట్రేషన్ వలన యూనిక్ కోడ్ తో రైతులకు అనేక ప్రయోజనాలు కలుగుతాయని సబ్సిడీలు, రుణాలు, పంటల బీమా వంటి పథకాలను ఈ కోడ్ తో అనుసంధానం చేస్తారని ఫార్మర్ రిజిస్ట్రేషన్ యూనిఫైడ్ ల్యాండ్ ఏపీఐ, ఆధార్ బేసిడ్ అతంటికేషన్, పిఎం కిసాన్ వంటి డిజిటల్ అగ్రికల్చర్ అనుసంధానం చేస్తారని తెలిపారు. కౌలు రైతులతో పాటు భూమిలేని కూలీలకు సైతం ఆధార్ నంబర్లు ఆధారంగా రిజిస్టర్లో పేర్లు నమోదు చేసుకోవచ్చని ఈ ఐడి లను ఉపయోగించి కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా బ్యాంకు లింక్ తో కూడిన ఆర్థిక సేవలు పొందవచ్చునని పంటలకు కనీస మద్దతు ధర పొందేందుకు కూడా ఈ ఐడి ఉపయోగపడుతుందని వివరించారు. ఈ ఐడి సహాయంతో దేశంలో ఎక్కడ నుండైనా రైతులు రుణాలు అర్హత, రుణ బకాయిలు, ప్రభుత్వ పథకాలు జమ వంటి వివరాలను క్షణాల్లో తెలుసుకోవచ్చని ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ దగరలో ఉన్న రైతు సేవ కేంద్రాల ద్వారా చేస్తారనితెలిపారు. రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ ప్రారంభమవుతుందని ఈ రిజిస్ట్రేషన్ కోసం రైతు సేవ కేంద్ర సిబ్బంది రిప్లై డేటా ఆధారంగా రైతుల వివరాలను ఫార్మర్ రిజిస్టర్ లో నమోదు చేసి యుసిలు కేటాయించిన అనంతరం వాటిని తహసిల్దారులు అప్రూవల్ చేస్తారని రైతులు లేవనేత్తే అభ్యంతరాలను మండల వ్యవసాయ శాఖ అధికారులు పరిష్కరిస్తారని తెలిపారు. జిల్లా, మండలాలు, గ్రామాల వారీగా రైతులు రిజిస్ట్రేషన్ ని చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు లాల రవి పాల్గొనడం జరిగింది.



## హత్య కేసు చేధించిన పోలీసులను అభినందించిన ఎస్పీ దామోదర్



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (డిసెంబర్ 28):

మండలం లోని గుర్రపుశాల గ్రామంలో జరిగిన హత్య విషయంలో ప్రతిభ కనపరిచిన సిబ్బందిని జిల్లా ఎస్పీ దామోదర్ రివార్డులతో సత్కరించారు. గుర్రపుశాల గ్రామంలో నిందితుడు చెన్నయ్య సొంత పిన్నిని హత్య చేసి దానిని రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించడానికి ప్రయత్నం చేసిన విషయం తెలిసిందే.విషయం తెలుసుకుని అది అనుమానస్పదంగా ఉందన్న ఆలోచనతో సిఐ సిహెచ్ ప్రభాకర్ రావు, ఎస్సై పి చౌడయ్య, కానిస్టేబుల్ పి భాష వలి,జి అనిల్ కుమార్ లు విచారణ నిర్వహించి త్వరితగతిన అది రోడ్డు ప్రమాదం కాదు హత్య అని నిరూపితం చేయడంతో జిల్లా ఎస్పీ దామోదర్ వారిని అభినందించారు. మెమోంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా సిబ్బంది సైతం వారిని అభినందించారు.

## నీటి దాహం తీర్చిన కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్



అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 28):

పట్టణంలో 33 వ వార్డు జవహర్ నగర్ కాలనీలో బోరు మోటార్ ఆగిపోయి ఇబ్బందులు పడుతున్నట్లు వార్డు ప్రజలు, కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన కౌన్సిలర్ నాలి కొండయ్య, అధికారుల దృష్టికి తీసుకెళ్లి శనివారం కొత్త మోటరు పైప్ లైన్ బిగించడం జరిగింది. నీటి సమస్య కు పరిష్కారం చూపిన కౌన్సిలర్ ను వార్డు ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ఏఈ తిరుమల రెడ్డి భూపాల్ రెడ్డి, టిడిపి నాయకులు చౌదరి వెంకటేశ్వర్లు, చిట్యాల మల్లారెడ్డి, బెల్లంకొండ బాదురయ్య లు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా ప్రచారమే గెలుపు సాధనం

మొదటి పేజి తరువాయి

పార్టీ ఆరోపణలను తిప్పికొట్టడంలో వేగంగా సమయోచితంగా స్పందించాలన్నారు. నాయకుడు ఎన్ని ప్రసంగాలు చేసినా సరే అది ప్రజలకు చేరాలంటే కేవలం మీ సోషల్ మీడియా ద్వారానే అది సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సోషల్ మీడియా ప్రతినిధులు, వైయస్సార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పవన్ కల్యాణ్ పర్యటనలో భద్రతా లోపం




### - హెూం మంత్రి అనిత సీరియస్

రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మన్యం పర్యటన సందర్భంగా భద్రతా వైఫల్యం కనిపించింది. పవన్ చుట్టూ తిరిగిన నకిలీ ఐపీఎస్ అధికారి వ్యవహారం పెద్ద దుమారం రేపింది. దీనిపై హెూం మంత్రిత్వ శాఖ విచారణకు ఆదేశించినట్లు సమాచారం.డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మన్యం పర్యటనలో భద్రతా లోపం పై రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్, మన్యం పర్యటన సందర్భంగా ఓ నకిలీ ఐపీఎస్ కలకలం రేపాడు. వై కేటగిరీ భద్రతలో ఉండే పవన్ చుట్టూ బలివాడ సూర్యప్రకాశ్ రావు అనే నకిలీ ఐపీఎస్ తిరగడం ఆందోళన చెందాల్సిన విషయం. ఐపీఎస్ యూనిఫాంలో ఉన్న ఆయనకు కొందరు పోలీసు అధికారులు సెల్యూట్ కొట్టి, ఫొటోలు కూడా దిగడం మరింత విడ్డూరంగా ఉంది.డిప్యూటీ సీఎం పర్యటనలో భద్రతా వైఫల్యం కలకలం రేపింది. దీనిపై హెూం మంత్రి అనిత ఫైర్ అయ్యారు. విచారణకు ఆదేశించారు. భద్రతా లోపం పై సమగ్ర విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు ఐపీఎస్ యూనిఫాంలో వచ్చిన సూర్యప్రకాశ్ ను విజయనగరం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ నెల 20 న పార్వతీపురం మన్యంలో పవన్ పర్యటించారు. అయితే, నకిలీ ఐపీఎస్ వ్యవహారాన్ని అధికారులు ఆలస్యంగా గుర్తించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో: అ



# శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం లో ఉత్తర,పశ్చిమ ద్వారం ఏర్పాటు

## - వైకుంఠ ఏకాదశికి సర్వం సిద్ధం











అగ్ని న్యూస్,తర్లుపాడు (డిసెంబర్ 28):

మండల కేంద్రం తర్లుపాడు గ్రామం లో ప్రసిద్ధి గాంచిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయం లో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తుల సందర్శనార్ధం ఆలయం లో సర్వం సిద్ధం చేశారు. ఏడాది లో 24 ఏకాదశులు వస్తాయి.సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి అంటారు. సూర్యుడు ధనుస్సులో ప్రవేశించిన అనంతరం మకర సంక్రమణం వరకు జరిగే ‘మార్గం’ మధ్య ముక్కోటి ఏకాదశి వస్తుంది. ఈ రోజున వైకుంఠ వాకిళ్లు తెరుచుకొని ఉంటాయని వైష్ణవాలయాలలో గల ఉత్తర ద్వారం దగ్గర భక్తులు తెల్లవారుజామునే భగవద్దర్శనార్థం వేచి ఉంటారు. ఈ రోజు మహావిష్ణువు గరుడ వాపనారూఢుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడు. కనుక దీనికి ముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చిందంటారు. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సమమైన పవిత్రతను సంతరించు కున్నందు వల్ల దీన్ని ముక్కోటి ఏకాదశి అంటారని కూడా చెబుతారు. ముక్కోటి ఏకాదశి నాడే హాలాహలం, అమృతం రెండూ పుట్టాయి. ఈ రోజునే శివుడు హాలాహలం మింగాడు. మహాభారత యుద్ధంలో భగవద్గీతను కృష్ణుడు అర్జునునికి ఇదే రోజున ఉపదేశించాడని విశ్వాసం ఉంది. అందుకై భక్తులు వైకుంఠ ఏకాదశి నాడు భక్తులు ఉత్తర ద్వారం గుండా భక్తులం విష్ణు మూర్తిని దర్శిస్తారు. అందుకోసమే తర్లుపాడు శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఆలయ ధర్మ కర్తలు జవ్వాజి విజయ భాస్కర్, ఈఓ ఈదుల చెన్నకేశవ రెడ్డి, వీరభద్ర స్వామి ఆలయ ధర్మకర్త నేరెళ్ల సాంబ శివరావు వారి ఆధ్వర్యంలో దాతల సహకారం తో శ్రీ వీరభద్ర స్వామి ఆలయం ను శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం ను కలుపుతూ పశ్చిమ ద్వారం ఏర్పాటు చేశారు.

### ఉత్తర ద్వారం ఏర్పాటు దాతలు

తర్లుపాడు గ్రామ వాస్తవ్యులు కీ.శే దగ్గుపాటి అచ్చమ్మ మనుమడు కీ. శే గోపు వెంకటయ్య జ్ఞాపకార్థం వీరి ధర్మపత్ని గోపు శ్రీదేవి వీరి కుమారులు 300000 లక్షలతో ఉత్తర ద్వారం ఉత్తర గోపురం నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించారు.

### పశ్చిమ ద్వారం నిర్మాణ దాతలు

తర్లుపాడు గ్రామ వాస్తవ్యులు క్రీశే పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం వీరి ధర్మపత్ని సరస్వతమ్మ వీరి కుమారుడు పెరుమాళ్ళ బాల మోహనరావు 70116/- రూపాయలు విరాళం అందించారు. తర్లుపాడు గ్రామ వాస్తవ్యులు జాగర్లపూడి రాధా కృష్ణ, సదాశివ శ్యాస్త్రి 50000 విరాళం అందించారు. తర్లుపాడు వాస్తవ్యులు సూరెడ్డి రామ చంద్రారెడ్డి 50116/- రూపాయలు విరాళం అందించారు.తర్లుపాడు గ్రామ ఆర్ యం పి డాక్టర్ దేవిరెడ్డి నరసింహ రెడ్డి 20000 రూపాయలు విరాళం అందించారు. ఆలయ అభివృద్ధికి ఇంకా ఎవరైనా ఉంటే సహకరించాలని ఆలయ ధర్మ కర్త కోరుతున్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు కొలగట్ల భాస్కర్ రెడ్డి, కుందురు చిన్నకాసిరెడ్డి, దోగిపర్తి హరిబాబు, భవనం రామకృష్ణారెడ్డి,జవ్వాజి వెంకటేశ్వర్లు, కొప్పుల కాశిరెడ్డి,షేక్ ఓం తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఎంపిడిఓ పై దాడి అమానుషం




- నిరసన వ్యక్తం చేసిన ఉద్యోగులు

అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 28): అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపిడిఓ పై అమానుషంగా కొంతమంది వ్యక్తులు, ఒక పార్టీకి చెందిన వారు దాడి చేయదానిని నిరసిస్తూ పంచాయతీరాజ్ శాఖ కు సంబంధించిన ఉద్యోగులు వారి కార్యాలయాల ఎదుట శనివారం నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర, జిల్లా నాయకత్వాల ఆదేశాల మేరకు గాయపడిన ఎంపీడీవో కు మద్దతుగా శనివారం స్వచ్ఛందంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కాపురం మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్న భోజన సమయంలో పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది కలసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ మినిస్టీరియల్ సంఘం నాయకులు ఏపీ ఎన్జీవో అసోసియేషన్ తాలూకా యూనిట్ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ అక్రమంగా దౌర్జన్యంగా వైసిపి పార్టీకి చెందినవారు కార్యాలయంలోకి ప్రవేశించి గాలివీడు ఎంపీడీవోతో వాగ్వాదాలకు దిగి ఆయన పై దాడులు చేయడం చాలా నీచమైన సంస్కృతి అని విమర్శించారు. ఇప్పటికైనా ఉద్యోగుల పట్ల వారి వైఖరి మార్చుకోవాలని హితవు పలికారు. ఎంపీడీవోను పరామర్శించి, దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని బరోసా ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి,పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కి ఉద్యోగులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయున్ని సన్మానించిన గుంటూరు ఆర్జేడి



అగ్ని న్యూస్,గిద్దలూరు (డిసెంబర్ 28): మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండ పల్లిలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డాక్టర్ మొర్రి పిచ్చయ్యకు ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రధానం చేశారు. శనివారం పొదిలి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహస్తున్న పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశాలను పర్యవేక్షించడానికి వచ్చిన గుంటూరు విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ లింగేశ్వర రెడ్డి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి. పిచ్చయ్యను అభినందించి దుశ్శాలువతో సన్మానించారు. ఆర్జేడి మాట్లాడుతూ పిచ్చయ్య అత్యాధుక బోధనా పద్ధతులను ఉపయోగిస్తూ విద్యాబోధన చేయడమే కాక పాఠశాల విద్యార్థులకు తన వార్షిక వేతనంలో 20 శాతం డబ్బులను ఖర్చు చేయడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్, మార్కాపురం ఉప విద్యాశాఖ అధికారి జాన్ శ్యాముల్, ఒంగోలు విద్యాశాఖ అధికారి చంద్ర మౌళీశ్వర రావు , రాచర్ల మండల విద్యాశాఖ అధికారులు గిరిధర్ శర్మ, శివ కోటేశ్వరరావు,ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు, ఖాన్, మీరావలి ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొని అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి. పిచ్చయ్యకు అభినందనలు తెలిపారు.






Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)